జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 17 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత

మిగతా 2 లో...





# సీఎం కప్ పోటీలతో...
# వెలుగులోకి క్రీడాకారులు

**జిల్లా క్రీడాకారులు రాష్ట్ర పోటీల్లో సత్తా చాటాలి**

**సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి)**

చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వెలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆమె జ్యోతి ప్రజల చేసి, ఒలంపిక్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి, గాలిలో బేలూన్‌లను వదిలిపెట్టి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి

మిగతా 2 లో...

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదుల పై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత

మిగతా 2 లో...

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి)**

జిల్లాలో ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్–2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 56 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి రోజు

మిగతా 2 లో...



# ఏసీబి వలలో మెట్ పల్లి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి

**–రూ. 4500 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబి అధికారులు**



**మెట్ పల్లి, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**

ఏసీబి వలకు మెట్ పల్లి డిప్యుటీ పారెస్ట్ రెంజర్ చిక్కాడు. ఈ మేరకు ఏసీబీ అధికారులు మెట్ పల్లి పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డిప్యుటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆఫిసోద్దీన్ రూ.4,500 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం...రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పల్లెపు నరేష్ అనే వ్యక్తి కథలాపూర్ మండలం ఇప్ప పల్లి వద్ద మామిడి తోటలో చెట్లు కోస్తుండడంతో పర్మిషన్ నిమిత్తం అధికారులను సంప్రదించగా పదివేలు డిమాండ్ చేయడంతో అవాక్కయ్యానని అన్నారు. రూ. 5వేలు చెల్లించినప్పటికీ మిగతా రూ.5 వేలు ఇవ్వాలని కోరడంతో ఏసీబీ అధికారులను సంప్రదించి వారి సమక్షంలో 4500 అందించగా ఏసీబీ అధికారులు ఫారెస్ట్ అధికారి ఆపిసోద్దీన్ ను అరెస్టు చేశారు.

## సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు

(మొదటి పేజీ తరువాయి...)

పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చరి పోటీల్లో తొలి రోజున నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో క్రీడలకు తలమానికంగా కరీంనగర్ జిల్లా నిలుస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ రన్నింగ్ పోటీలను జండా ఊపి ప్రారంభించారు. కోకో క్రీడాకారులను పరిచయం చేసుకొని కోకో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, ఒలంపిక్ సంఘం అధ్యక్షులు నందలి మహిపాల్, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, ఎస్ సారయ్య వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు కోచులు మేనేజర్లు మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

13,273 మంది హాజరయ్యారు. రెండో రోజు ఉదయం 12,930 మంది మధ్యాహ్నం 12,922 మంది పరీక్షలు రాశారు. తెల్లవారుజామున జెడ్పీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను రూట్ల వారీగా పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జి పవన్ కుమార్, డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ విజయ్ కుమార్, ఆర్ఐ సురేష్ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ సీలు తీశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి , సతీష్, కలెక్టరేట్ సూపరింటేడెంట్ కాళి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు, మధుసుధను, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్



(మొదటి పేజీ తరువాయి...)

చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినట్టు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ కళాశాలలో చదువుకోవడానికి గంగాధర తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తోందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువును మధ్యలోనే నిలిపివేస్తున్న విషయాన్ని గతంలో తాము గుర్తించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. గంగాధరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గంగాధర తో పాటు, చుట్టూప్రక్కల మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువవుతుందని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

# శంకరపట్నం మండలంలో ... బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి)** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, ఆర్కండ్ల, చింతలపల్లి గ్రామాల బిజెపి పోలింగ్ బూత్ బాధ్యుల ఎన్నిక జరిగింది. కేశవపట్నం 111వ బూత్ అధ్యక్షుడిగా తోట అనిల్, ప్రధాన కార్యదర్శిగా తోట అరవింద్, బి ఎల్ ఏ 2 గా తాడవేణి కార్తిక్, అర్కండ్ల బూత్ అధ్యక్షునిగా నేదురు అరుణ్, ప్రధాన కార్యదర్శిగా, చేర్ల సురేష్, బి ఎల్ ఏ 2 గా చర్ల మోహన్, చింతలపల్లి గ్రామం (119) బూత్ అధ్యక్షునిగా కట్కూరి తిరుపతిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ యా గ్రామాల్లో జరిగిన పోలింగ్ బూత్ నియామక కార్యక్రమాల్లో ఎన్నికల అధికారి ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దం దు కొమురయ్య, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ , శక్తి కేంద్ర ఇన్చార్జులు రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాసమల్ల శ్రీనివాస్, ఎస్టి మోర్చా అధ్యక్షులు బిజిలి సారయ్య, నాయకులు శ్రీనివాస్ ,సాయి ప్రకాష్, రాజిరెడ్డి, అశోక్, తిరుమల్ రెడ్డి, శివారెడ్డి, బొంతల తిరుపతి, రవి, సతీష్, హరీష్, వాసుదేవరెడ్డి, మల్లేష్ , శ్రీనివాస్ రెడ్డి, కేశవేణి సది, భువన్ తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ కేసుల్లో బంధీ అయినా 'డిపెండెంట్లు"

### – జీవనోపాదికరువై ఆశగా చూస్తున్న కార్మిక కుటుంబాలు

### – భాజపా మండల అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్

**రామగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):** ఎన్నో సంవత్సరాలు సింగరేణి సంస్థ లో పనిచేసి, సంస్థ అభివృద్ధికి తోడ్పడిన కార్మికులు అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ అయినా వారి జీవనోపాధికి ప్రభుత్వం కారుణ్య నియామకాలతో కుటుంబ సభ్యులకు సింగరేణి సంస్థలో ఉద్యోగ కల్పనకు అవకాశం ఇవ్వగా, కొందరి ఆశవహుల దరఖాస్తులు ఇంటి పేర్ల పేచీతో విజిలెన్స్ కేసుల్లో బందీ అయ్యాయి. ఏళ్ళు గడుస్తున్న పరిష్కారం కానీ విజిలెన్స్ కేసుల వల్ల వయోభారం పెరిగి ఉద్యోగం రాదేమోనని బెంగతో ఆసవాహకులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు వెలుగు చూస్తున్న వీజీలెన్స్ పెండింగ్ కేసులు పరిష్కారానికి శుభం పడట్లేదు. అనారోగ్య కారణాలతో ఉద్యోగం చేయలేక కుమారుని కో, కూతురి కో ఉద్యోగం వస్తే చివరి రోజులు సాఫీగా సాగిపోతాయనుకున్న అన్ ఫిట్ అయిన సింగరేణి ఉద్యోగుల ఆశలు, ఎప్పుడు పరిష్కారం అవుతాయో తెలియని విజిలెన్స్ కేసుల్లో బందీ కావడంతో అడియాశలవుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా సింగరేణి సంస్థలో ఉద్యోగాలు చేసిన కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం పేర్లు, కులము వేరుగా ఉన్నయని పేఛీలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, సంస్థలో అన్ఫిట్ కాకుండా ఉద్యోగాలు చేసేంతకాలం లేని అభ్యంతరాలు డిపెండెంట్ లకు ఇచ్చేటప్పుడే ఎందుకు లేవనెత్తుతున్నారని డిపెండెంట్ ఉద్యోగాల దరఖాస్తుదారులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల కొరకు ఏళ్లకు ఏళ్ళు వేచి చూసి నిరాశతో ఉద్యోగాన్ని వదులుకున్న విజిలెన్స్ కేసుల్లో బంధీ అయిన డిపెండెట్లకు కనీసం రావాల్సిన రూ.25 లక్షల బెన్ఫిట్ సైతం సింగరేణి యాజమాన్యం అందివ్వకుండా నానా కష్టాలకు గురి చేస్తుందని వాపోతున్నారు.

**ప్రభుత్వాలు మారిన పరిష్కారం లేదు :**

### – భాజపా మండల అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్

డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి అధికారులను ఆదేశించిన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన విజిలెన్స్ కేసుల్లో బందీ అయిన డిపెండెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదు. డిపెండెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారాంపై అధికారుల చూపుతున్న అలసత్వాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తామం. ఏళ్లకు ఏళ్లుగా పరిష్కారం కాకుండా విజిలెన్స్ కేసుల్లో బందీ అవ్వడానికి గల కారణాలను, అవినీతి అధికారుల చిట్టాను వివరించి. బాజాప తరపున పరిష్కారానికి కృషి చేస్తాం.



# ప్రశాంతంగా కొనసాగిన గ్రూప్ -II పరీక్షలు

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)



రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-II పరీక్షలు కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయి అదేవిదంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సీపీ గారు స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది మరియు ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి

సుల్తానాబాద్,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):



విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సోమవారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈసందర్భంగా జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, తిరుపతి, పీఈటీలు ఆసియా, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీలు నియామకం

సుల్తానాబాద్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మంతిని చందు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ఐ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ నూతన మండల కమిటీలను నియమించారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రుద్రారపు శ్రవణ్ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఏదుళ్ళ ప్రవీణ్ ఎంఎస్పి మండల అధ్యక్షులు కనకం శంకర్ ఎంఎస్పి ఉపాధ్యక్షులు అట్లూరి గంగారం ఉపాధ్యక్షులు ఎనుగందుల నాంపల్లి ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి మారుపాక కిష్టయ్య ఎంఎస్పి ప్రచార కార్యదర్శి కాల్వాలా రాజు ప్రచార కార్యదర్శి కొవ్వంపల్లి శంకర్ ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇంజపురి వివేక్ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు క్యా దాసి చంద్రమౌళి సలహాదారుడు కొమ్ము ఓదెలు నియమించారు ఈ సందర్భంగా థామస్ చందు మాట్లాడుతూ ఎస్సీ షెడ్యూల్ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతానని మాట ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సంకెనపల్లి లచ్చయ్య చంద్రన్న గట్టయ్య రాజయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు

## రాములు స్థూపాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్య

### సిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న

గోదావరిఖని, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)




రామగుండం కార్పొరేషన్ అధికారులు ఐఎఫ్టియు నేత దివంగత రాములు స్తూపాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్య అని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే.రాజన్న,ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ మండి పడ్డారు.కార్పొరేషన్ అధికారుల వైఖరిని ఖండిస్తూ సోమవారం గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో రాములు హత్యకు గురయ్యాడని రాములన్న కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం,హక్కులకు సాధన,ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా,కార్మిక విధానాల వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అలాంటి పోరాట యోధుడి స్తూపాన్ని అభివృద్ధికి అడ్డుగా ఉందనే సాకుతో మున్సిపల్ అధికారులు రాములు స్థూపాన్ని తొలగించాలని నిర్ణయించుకున్నారని,తొలగించవద్దని తాము విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా కార్మికులు, ప్రజలు అభిమానంతో నిర్మించుకున్న స్థూపాన్ని అర్ధరాత్రి కూల్చివేయడం ఎంతవరకు సమంజసం మనీ ప్రశ్నించారు. కార్మికులు,ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని,ఇప్పటికైనా అధికారులు మరో చోట స్తూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.అశోక్,చిలుక శంకర్,ఎం.దుర్గయ్య,బి బుచ్చయ్య,కొల్లూరి మల్లేశం,పీ వై ఎల్ నాయకులు సమ్మెట తిరుపతి,ఐ.సాంబయ్య,ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, నర్సయ్య, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



సుల్తానాబాద్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ పట్టణానికిచెందిన సీనియర్ న్యాయవాది కాసర్ల అనంత రెడ్డి మృతి పట్ల సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించారు. అనంతరం న్యాయవాదులు సంతాపం సూచకంగా విధులను బహిష్కరించారు. పలువురు న్యాయవాదులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాము లు , ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, కార్యదర్శి రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, మేకల తిరుపతి రెడ్డి తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)



పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందు వరుసలో ఉంటున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో సుల్తానాబాద్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వై యోగేష్, గోపతి త్రిలోచన్ వర్మలను సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యార్థులకు అన్నిరంగాల్లో తర్ఫీద్ ఇవ్వడంతో విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉత్తమంగా ఎదుగుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా అద్వితీయమైన ప్రతిభతో అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. గణితశాస్త్రం సీనియర్ విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన వై.యోగేష్ ప్రథమ స్థానంలో నిలువగా సైన్స్ విభాగంలో గోపతి త్రిలోచన్ వర్మ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపీ కావడం అభినందనీయమన్నారు. అలాగే గతేడాది ఇదే పాఠశాలకు చెందిన ఎం. పూజా శ్రీ అనే విద్యార్థిని సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకొని జపాన్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## సుడా చైర్మన్ కు కృతజ్ఞతలు

చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

కాట్నపెల్లి నుండి మోతె బ్రిడ్జి వరకు ఎస్సారెస్పీ కెనాల్ పై బీటీ రోడ్డుకు 1.20 కోట్లు నిధులు కేటాయించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి చొప్పదండి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎనిమిది గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు వల్ల సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఇందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, డిసిసి కార్యనిర్వహక అధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మ హేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మునిగాల చందు, వొల్లాల కృష్ణహరి, తోడేటి డేవిడ్, రాములు, గుంటి స్వరూప, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజేతలకు సన్మానం



**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన రామడుగు సిద్ధార్థ, భూమాడి సంధ్య ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా గుమ్లాపూర్ గ్రామస్తులు సన్మానం చేశారు. సిద్ధార్థ ఎయిర్ఫోర్స్ లో ఉద్యోగం సాధించగా, సంధ్యసీఐఎస్ఎఫ్‌లో అర్హతసాధించింది. సన్మానకార్యక్రమంలో మాజీఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, విలాసాగరం అంజయ్య, ప్రశాంత్, కోలపురి కార్తీక్, కాంతం, తిరుమల్, ప్రవీణ్, చంద్రశేఖర్, మని చందర్, రాము, వెంకటేష్, గణేష్, శంకరయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక భరోసా



**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం సీఈఓ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పౌలు, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి ఆధ్వర్యంలో ఆహార భద్రత లో భాగంగా 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జీవనభృతి కింద 20కుటుంబాలకు వెయ్యిరూపాయలు చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం సి ఓ లు అనుమాండ్ల రాజు, దూసకైలాసపతి, వల్లాల మహేష్, ఎంసీఏలు వల్లాల తార, సిరిపురం ఆంజనేయులు, కళ్యాణపు శ్రీనివాస్, దూస అనసూయ, తుకారాం పాల్గొన్నారు.

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం



**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు పట్టణానికి చెందిన పోరండ్ల ఉమారాణి – భాస్కర్ దంపతులు రూ. 18, 116 విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ లయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయ ణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగా ల సుధాకర్, ఎలిగేటి రాములు, ఎన్నం శంకర్, చిల్ల సంతోష్ తదితరులు ఉన్నారు.

## విజేతకు సన్మానం

**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**



సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ గా ఎన్నికైన గజ్జల శ్రావణ్ ను జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ సన్మానించారు. చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన శ్రావణ్ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ యువజన జిల్లా అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి, జగిత్యాల జిల్లా ఎంఆర్పీఎస్ యువజన సంఘం అధ్యక్షుడు దీకొండ అజయ్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలివ్వడానికైనా సిద్ధం

★ వర్గీకరణ ద్వారానే మాదిగలకు న్యాయం

★ వర్గాలుగా విడిపోయి.. అన్నదమ్ముళ్ల కలిసుందాం

★ వర్గీకరణతో 57 ఎస్సీ ఉపకులాలకు న్యాయం



**కొడిమ్యాల, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి):**

ఎస్సి వర్గీకరణ సాధించేవరకు పోరాటం ఆగదని, వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు ఇవ్వడానికైన సిద్ధమని మండల మాదిగ జేఏసి నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా జరుగుతున్న పోరాటంలో పార్టీలు మాధిగలను కేవలం రాజకీయంగా వాడుకున్నారు తప్ప ఏనాడు వర్గీకరణ ఊసే ఎత్తలేదని, మాదిగలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, అదిక శాతంలో ఉన్నమాదిగలు పూర్తిగా నష్టపోతున్నారని, కేవలం వర్గీకరణ ద్వారానే మాదిగలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మా నోటి దగ్గర కూడును లాగేసుకునే ప్రయత్నం సంపన్న మాలలు, కొందరు నేతలు చేస్తున్నారని, వర్గీకరణ కోసం ప్రాణా లు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. మా వాటా మాకు కావాలని, వర్గాలుగా విడిపోయి అన్నదమ్ముల కలిసుందామని పేర్కొన్నారు. ఒక్క మాదిగ వర్గానికి కాకుండా 57 ఉపకులాలకు న్యాయం జరిగే దిశగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని, వర్గీకరణపై మాలలు తమ వైఖరిని ర్చుకోవాలన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు తెలంగాణ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని, లేకుంటే వచ్చే నెల 27 న హైద్రాబాద్లో లక్ష డప్పులతో, వెయ్యి గొంతుకలతో మహాసభకు మాదిగ సభ్యులందరు పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీను (జగన్), మండల మాదిగ జెఏసి నాయకులు పర్లపల్లి ప్రసాద్, సురుగు శ్రీనివాస్, నేరేళ్ళ మహేష్, పర్లపల్లి ప్రభుదాస్, కొత్తూరి మి, నర్సయ్య, ఎలగుర్తి రవి, తాండ్రల శంకురాజ్, చిర్ర డేవిడ్ రాజ్, గ్రామ జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి నుండే రణాముకు శ్రీకారం

–తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా తెలంగాణ తల్లి రూపు మార్పు

–త్వరలో రామగిరి లో ఎమ్మెల్సీ కవిత తో తెలంగాణ వీరవనిత విగ్రహా శంకుస్థాపన

–మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**రామగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

మంథని ప్రాంతంలో తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లినా సెంటినరీకాలనీ (రామగిరి మండల కేంద్రం) గడ్డ నుండే రణాముకు శ్రీకారం చూడుతున్నట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సెంటినరీ కాలనీలోని విన్నీ బాంకెట్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన పై దృష్టి కేంద్రీకరించకుండా పేర్లు మార్చడంపై, తెలంగాణ తల్లి రూపు మార్చడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాకముందు ఒకలాగా వుండి, వచ్చాక ప్రజలను, కార్మికులను వంచనకు గురి చేశారన్నారు. ఎవ్వరికైన తన తల్లిని ఉన్నతంగా చూడాలని కోరుకుంటారని, అలాంటిది ఉన్నతంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి చిన్నబోయేలా వ్యవహరించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. ఆనాడు మలిదశ ఉద్యమానికి మంథని ప్రాంతంలో ముందు వరసలో ఉండి పోరాడిన ఈ ప్రాంత ప్రజలు, సింగరేణి కార్మికుల స్పూర్తితో తెలంగాణ వీరవనిత విగ్రహాన్ని ఈ గడ్డపై మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శంకుస్థాపన చేయనున్నారని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే కార్యక్రమానికి సంబంధించి తేదీనీ ప్రకటిస్తామన్నారు. తెలంగాణ వాదులు, సింగరేణి కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై ఉద్యమ స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, సెంటినరీకాలనీకాపురబోయినభాస్కర్, మండలపరిషత్ మాజీ సభ్యుడు ధర్ముల రాజసంపత్, రత్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్ రావు, నాయకులు మ్యాదరబోయిన కుమార్ యాదవ్, రొడ్డ శ్రీనివాస్, గాజుల ప్రసాద్, కుమారస్వామి, ఏగోలపు మల్లయ్యగౌడ్, దామరశ్రీను, ఆసం తిరుపతి, మంథని చంటి, బజాజ్ మహేందర్, మట్ట రాజు, కాటా అనిల్, రాచకొండ లక్ష్మణ్ టీబీజీకేఎస్ నాయకులు గౌతం శంకరయ్య, దాసరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి

**హుజురాబాద్, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**



రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని కోరుతూ సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్ 35 శాతం ఉండడంతో బీసీలు రాజకీయంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీలు నిర్వహించే దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేయకుండా వెంటనే రిజర్వేషన్లను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ కృష్ణారావు, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ టాకుర్ రవీందర్ సింగ్, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మునిసిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సొల్లు బాబు, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాస్, ఆలేటి రవీందర్, కట్కూరి రాజేందర్, న్యాయవాది ముక్కెర రాజు, కొత్తూరి రమేష్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, ఇమ్రాన్, చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, చిలకమ్రి శ్రీనివాస్, కుమార్ యాదవ్, కుమార్ గౌడ్, కాసన గొట్టు కిరణ్, నాయకులు భాస్కర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వి మధుసూదన్ రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింఖాల లక్ష్మణరావు, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, చింత శ్రీనివాస్, బీసీ నాయకులు సబ్బని రాజేందర్, ఉప్పు శ్రీనివాస్, ఆలేటి రవీందర్, వెన్నం రాజేందర్, ఇప్పకాయల సాగర్, కూరపాటి రామచందర్, సదానందం, కళాకారులు రామ్ రాజేశ్వర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి




**చొప్పదండి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ):**

ప్రతి విద్యార్థి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్య కొనసాగిస్తే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ వి జె సి డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థుల అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత స్వర్గీయ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయుల జీవితాలు తెరిచిన పుస్తకం లాంటివని అన్నారు. వారు విద్యలో రాణించడం వల్లనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గుర్తింపును తీసుకొని రావాలంటే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పద్మజ దీప్తి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాజీసీఎం కేసీఆర్ ను కలిసిన నాయకులు

## కేసీఆర్ ను కలవడం సంతోషంగా ఉందన్న చిగురుమామిడి నాయకులు

**చిగురుమామిడి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి )**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల బిఆర్ఎస్ నాయకులు ఎర్రవెల్లిలోని కెసిఆ ర్ ఫామ్ హౌస్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా కెసిఆర్ ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడు తూ తమ అధినేత కెసిఆర్ ను కలవడం చాలా సం తోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన వారిలో చిగురుమామిడి మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్కే సిరాజ్ పాషా,మండల రైతు నాయకులు నాగేల్లి రాజిరెడ్డి కలిశారు.

# ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష స్పందన



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి )**

జీనియస్ చెస్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుంచి 100 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓరియంట్ సిమెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్.శ్రీనిధి రాజ్ డాక్టర్ నార్ల మహేందర్ డాక్టర్ జక్కని తిరుపతి మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులకు ర్యాంకింగ్ పోటీలు ఎంతో గానో ఉపయోగపడతాయని,ఇందులో పాల్గొన్నవారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసర గ్రూప్ యజమాన్యం నాగసముద్రం ,పురుషోత్తం, శశి, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, ఏ దిరాజ్ గౌరీ నాయుడు, డిస్ట్రిక్ట్ డెమొక్రటిక్ జాయింట్ సెక్రెటరీ కంకటి సుజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, ఆర్బి టర్లు నితిన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.